చిక్కిన 'కత్తి ముక్క' చేప

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలంలని డొంకూరు సముద్రంలో మత్స్యకారులకు అరుదైన కత్తి ముక్క చేప వలకు చిక్కింది. మత్స్యకారుడు కె.నారాయణ గురువారం యథావిధిగా సముద్రంలో చేపల వేటకు వెళ్లారు. సముద్రంలో వల వేయగా, అరుదైన కత్తి ముక్క చేప లభ్యమైంది. దీనిని అతి కష్టమీద ఒడ్డుకు తీసుకొచ్చారు. ఇది సుమారు 10 అడుగుల పొడవు, 200 కేజీల బరువు ఉంది. దీని విలువ రూ.9 వేలు ఉంటుందని అంచనా వేశారు. ఇదే ఇతర ప్రాంతాలకు తరలిస్తే రూ.50 వేలుకు వరకు ఉంటుందని మత్స్యకారులు తెలిపారు. ఈ చేపను చూడడానికి గ్రామస్తులు తరలివచ్చారు.

చిక్కిన కత్తి ముక్క చేప

- పింఛను కోసం గంటల తరబడి పడిగాపులు
- బ్యాంకుల నుంచి డబ్బులు తీసుకురావడంలో జాప్యం
- రాత్రి 9 గంటల వరకూ పంపిణీ
- రోగులు, నడవలేని వారికీ సచివాలయంలోనే అందజేత

అవే అవస్థలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి, యంత్రాంగం

శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి ఈ నెల అన్ని రకాల పింఛన్లు కలిపి మొత్తం 3,21,689 మందికి సంబంధించి సొమ్ము విడుదల చేశారు. గురువారం నాటికి 2,77,353 (86.22శాతం) అందించారు. ఇంకా 44,336 మందికి పింఛన్ డబ్బులను అందించాల్సి ఉంది. కోటబొమ్మాళి సంతబొమ్మాళి (81.40 శాతం), లావేరు (81.56 శాతం), కోటబొమ్మాళి (81.59 శాతం), ఎల్ఎన్‌పేట (82.57 శాతం), గార (83.02 శాతం), సోంపేట (83.76 శాతం), తదితర మండలాలు పంపిణీలో అట్టడుగున ఉన్నాయి. కోటబొమ్మాళి మండలంలో చాలా సచివాయల్లో మధ్యాహ్నం రెండు గంటల తర్వాత పింఛన్లు అందించారు. ఉదయం ఏడు గంటలకే పింఛన్లు పంపిణీ జరుగుతుందనే సమాచారంతో లబ్ధిదారులు ఆ సమయానికే చేరుకున్నారు. బ్యాంకుల నుంచి డబ్బులు తీసుకు వచ్చేందుకు కొంత సమయం పడుతుందని, వారిని ఇళ్లకు పంపేశారు. కొంత మంది ఇళ్లకు వెళ్లలేక అక్కడే ఉండిపోయారు.

బ్యాంకుల వద్ద జాప్యంతో ఇబ్బందులు

టెక్కలి ఐదో సచివాలయం ఉదయం ఏడు గంటలకే లబ్ధిదారులు సచివాలయానికి వచ్చారు. సిబ్బంది పదిన్నర గంటల తర్వాత డబ్బుల పంపిణీ చేపట్టారు. సచివాలయానికి ఈ నెల మూడో తేదీన పూర్తిస్థాయిలో డబ్బులు రాకపోవడంతో కొంత మందికే ఇచ్చారు. గురువారమూ అదే పరిస్థితి రావొచ్చనే ఆందోళనతో డబ్బులు కోసం ఒకరినొకరు నెట్టుకున్నారు. సంతబొమ్మాళి మండలంలో బ్యాంకుల నుంచి నగదు తీసుకురావడంలో ఆలస్యం కావడంతో సాయంత్రం నాలుగు గంటల నుంచి 16 సచివాలయాల్లో పింఛన్ల పంపిణీ మొదలు పెట్టారు. పింఛను కోసం వచ్చిన లబ్ధిదారులు సచివాలయాల్లోనే పడిగాపులు కాశారు. పడిగాపులు పింఛను పంపిణీ జాప్యం జరిగింది. దీంతో పింఛనుదారులు నాలుగు రోజుల నుంచి కోసం ఎదురు చూసినా వారికి నిరాశే పడ్డారు. పింఛనుకోసం పలు సచివాలయాలు వద్ద పడి గాపులు కాచుకొని కూర్చున్నారు.

సంతబొమ్మాళి సచివాలయం వద్ద వేచి ఉన్న పింఛనుదారులు

సచివాలయానికి రాలేక ఇబ్బందులు పడ్డ వృద్ధులు

ఆమదాలవలస మండలంలో చాలాచోట్ల మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఫించన్ల పంపిణీ ప్రారంభమైంది. పంపిణీలో వార్డు సచివాలయాల ఉద్యోగులు ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని పింఛనుదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వికలాంగులు, దీర్ఘకాలిక రోగులు, నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులకు ఇళ్లకు వెళ్లి పింఛను అందించాలని అధికారులు ఆదేశించినా అవి క్షేత్ర స్థాయిలో అమలు కాలేదు. దీంతో వికలాంగులు, నడవలేని వృద్ధులు, రోగులు వారి బంధువులు, తెలిసిన వారి సాయంతో ద్విచక్ర వాహనాలు, ఆటోల్లో సచివాలయాలకు చేరుకున్నారు. సరుబుజ్జిలి మండలంలో పింఛన్ల పంపిణీ ఆలస్యంగా చేపట్టడం, తాగునీరు, నీడ ఎటువంటి సౌకర్యాలు లేకపోవడంతో ఎండ వేడిమితో వృద్ధులు ఇబ్బందులు పడ్డారు.

పింఛన్ల పంపిణీలో అధిక చోట్ల లబ్ధిదారు లకు అవే అవస్థలు ఎదురయ్యాయి. గురువారం నాటికి పింఛన్ల పంపిణీ 85 శాతం దాటినా పాట్లు తప్పలేదు. రెండో రోజు చాలాచోట్ల ఆలస్యంగా పింఛన్లను పంపిణీ చేశారు. రాత్రి తొమ్మిది గంటల వరకు పంపిణీ కొనసాగింది. నీడ, వసతి కల్పించాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించినా కిందిస్థాయి సిబ్బంది చాలా సచివాలయాల్లో వాటిని ఏర్పాటు చేయలేదు. దీంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. డబ్బులు అందుతాయో లేదోనన్న ఆందోళనతో లబ్ధిదారులు ఎగబడటంతో కొన్నిచోట్ల గందరగోళం చోటు చేసుకుంది. మరోవైపు రోగులు, నడవలేని వారికి ఇళ్లకు వెళ్లి పింఛన్లు ఇవ్వాలని నిబంధన ఉన్నా చాలాచోట్ల సచి వాలయా ల్లోనే అందించారు.

మాట్లాడుతున్న నాగభూషణరావు

ఇండియా కూటమితోనే అభివృద్ధి

శ్రీకాకుళం నియోజకవర్గ అభ్యర్థి నాగభూషణరావు

శ్రీకాకుళం అర్బన్ : విభజన అనంతరం పదేళ్లపాటు రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందని, కేంద్రంలో అధికారంలోని బిజెపితో అధికార ప్రతిపక్ష పార్టీలైన వైసిపి, టిడిపి అంటకాగుతూ ప్రజల సమస్యలను విస్మరించారని శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి ఇండియా కూటమి (కాంగ్రెస్) అభ్యర్థిగా పోటీలో ఉన్న పైడి నాగభూషణరావు అన్నారు. నగరంలోని ఇందిరా విజ్ఞాన్ భవనంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. శ్రీకాకుళం నియోజకవర్గ అభ్యర్థిగా అవకాశం కల్పించిన ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, పిసిసి అధ్యక్షులు షర్మిల, గిడుగు రుద్రరాజు, ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి రాకేష్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో మతతత్వ శక్తులను అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి మతతత్వ రాజకీయాలు రాజ్యాంగ ఉనికిని దెబ్బతీసేవిగా ఉన్నాయన్నారు. మరోవైపు విభజన సమయంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు చట్టబద్ధమైన అనేక హామీలను నాటి ప్రభుత్వం కల్పించిందని, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం ఏ ఒక్కటీ అమలు చేయలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో పదేళ్లు అదికారంలో ఉన్న టిడిపి, వైసిపి ప్రభుత్వాలు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టారని విమర్శించారు. రాజశేఖరరెడ్డి వారసులుగా షర్మిల రాష్ట్రంలో నాయకత్వ బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ మరింత బలోపేతమైందన్నారు. రాష్ట్రంలో 2024 అధికారంలోకి వస్తే 9 గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గ పరిధిలోని రెండు మండలాలతో పాటు శ్రీకాకుళం నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలన్నారు. సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చింతాడ దిలీప్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు దేశెల్లి గోవింద మల్లిబాబు, జి.పి.నాయుడు, రమేష్ కుమార్, సిహెచ్.గోవిందరావు, సిపిఐ నాయకులు చిక్కాల గోవిందరావు, తిరుపతిరావు, హనుమంతు విశ్వేశ్వరరావు, స్టేట్ సేవాదళ్ జనరల్ సెక్రెటరీ గోవిందరావు, పైడి రాజ మనోహర్, బొడ్డేపల్లి చంద్రశేఖర్, గురుగుబిల్లి సోంబాబు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్‌లోకి కృపారాణి

బద్వేల్ బస్సుయాత్రలో చేరికపై సన్నాహాలు పూర్తి

ప్రజాశక్తి- టెక్కలి

కృపారాణి

కేంద్ర సహాయ మాజీ మంత్రి, వైసిపి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ కిల్లి కృపారాణి కాంగ్రెస్‌లో చేరనున్నారు. కడప జిల్లా బద్వేల్‌లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్.షర్మిళ చేపట్టనున్న బస్సుయాత్ర ప్రారంభంలో భాగంగా అక్కడ ఆమె సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోన్నారు. ఈ మేరకు గురువారం టెక్కలి నుంచి కృపారాణి, ఆమె భర్త డాక్టర్ కిల్లి రామ్మోహన్‌రావు, పలాసకు చెందిన డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు తదితరులతో ఆమె పయనమయ్యారు. వైసిపి పార్టీకి రాజీనామా చేసిన 24 గంటల్లోనే ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి రాజకీయ జీవితం ఆరంభించిన కృపారాణి రాష్ట్ర విభజన నేపథ్యంలో ఆ పార్టీని వీడారు. అనంతరం వైసిపిలో చేరారు. అయితే వైసిపిలో ఆమెకు సముచిత స్థానం లభించలేదని, ఎన్నో అవమనాలు అనుభవించానని ఇటీవల విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఏ పార్టీలో చేరుతానో కొద్ది రోజుల్లో వెల్లడిస్తానని ప్రకటించిన మరుక్షణమే కాంగ్రెస్ పార్టీలో చేరి మరలా కండువా కప్పుకోవడానికి సిద్ధం కావడంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీలో చేరిన వెంటనే టెక్కలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగనున్నారని సమాచారం. వైసిపికి రాజీనామా చేసిన వెంటనే డిసిసి అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావుని ఆయన నివాసగృహంలో బుధవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలుసుకుని తను చేరికపై మాట్లాడారు. టెక్కలి కాంగ్రెస్ ఎమ్మెల్యే టిక్కెట్‌ని ఆశించి భంగపడిన కోత మధుసూదనరావు స్వగ్రామం కోటపాడు వెళ్లారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో వెనుదిరిగి వచ్చేశారు. ఈమె వెంట పరమేశ్వరరావు వెళ్లాల్సి ఉన్నా... టెక్కలిలోనే ఉండిపోయారు. పార్టీ అప్పగించిన పనులు, బాధ్యతలు ఉన్న కారణంగా రాలేదని పరమేశ్వరరావు కృపారాణికి, కాంగ్రెస్ పార్టీ పెద్దలకు చెప్పినట్లు సమాచారం. ఇదిలా ఉండగా... టిక్కెట్ ఆశించిన వారిని బుజ్జగించే ప్రయత్నాలను డిసిసి తన భుజాలపై ఎత్తుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఆమె పార్టీలో చేరి తర్వాత తన కుమారుడిని పార్టీలోకి చేర్పించనున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా కృపారాణి సొంత గూటికి చేరడం టెక్కలి రాజకీయాల్లో చర్చనీయాంశమవుతుంది.

పలాసలో త్రిముఖ పోటీ

అప్పలరాజు

శిరీష

త్రినాథ్‌బాబు

ప్రజాశక్తి- పలాస

రాష్ట్ర రాజకీయాల్లో పలాస నియోజకవర్గానికి ఒక ప్రత్యేక ఉంది. నిత్యం పలాసలో జరుగుతున్న పరిణామాలు దృశ్య నిరంతరం రాజకీయ రాణి రంగంగా మారింది. అటువంటి తరుణంలో పలాస నియోజకవర్గంలో త్రిముఖ పోటీ పరిస్థితులు గోచరిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికలు మరో 40 రోజులు ఉండగా, అప్పుడే పోటీ చేసే అభ్యర్థులకు ముచ్చెమటలు పుట్టిస్తున్నాయి. పలాసలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రాతినిథ్యం వహిస్తుండగా, మరో వైపు ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష మధ్య పోటీ ఉంటుందని నియోజకవర్గం ప్రజలు భావించారు. అనూహ్యాహంగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నలభై ఏళ్ల చరిత్ర కలిగిన మాజీ పిసిసి అధ్యక్షులు, మంత్రి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులు చేసిన మజ్జి తులసీదాస్ తనయుడు మజ్జి త్రినాథ్‌బాబుకు కాంగ్రెస్ అధిష్టానం టిక్కెట్ ఇచ్చింది. దీంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా వేడెక్కియి. పలాసలో వైసిపి, టిడిపి మధ్యే పోటీ నువ్వా నేనా అన్నట్లుగా ఉంటుందని భావిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ మజ్జి త్రినాథ్‌బాబును అభ్యర్థిగా ప్రకటించడంతో త్రిముఖ పోటీ ఉంటుందని స్పష్టమైంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ జీవితేశ్వరరావుతో కలిసి చాపకింద నీరులా త్రినాథ్‌బాబు తన ప్రచారాన్ని నియోజకవర్గంలో నిర్వహిస్తున్నారు. టిక్కెట్ రాక ముందే పలాస, మందస మండలాల్లో మజ్జి ఆత్మీయ సమావేశం, తన అభిమానులు, శ్రేయోభిలాషులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 6న రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తన స్వగ్రామం వజ్రపుకొత్తూరు మండలం దేవునల్తాడ నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టేందుకు సన్నహాలు చేస్తున్నారు. మరోవైపు పార్టీలో చేరికలు ముమ్మరం చేశారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గౌతు శిరీష ఇప్పటికే ఒకవైపు ప్రచారాలు చేస్తూ మరోవైపు టిడిపిలో చేరికలను ముమ్మరం చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. ఆమెకు తన తండ్రి మాజీ మంత్రి గౌతు శివాజీ కూడా తన కుమార్తెను ఏలాగైనా అసెంబ్లీలో అడుగు పెట్టించాలనే దృఢ సంకల్పంతో తన వంతుగా ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ అభ్యర్థి త్రినాథ్‌బాబు ఇండియా కూటమి నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన కళింగ సామాజిక తరగతికి చెందిన వ్యక్తి కావడంతో ఇప్పటికే నియోజకవర్గంలో ముఖ్యమైన నాయకులను కలిసి ఎలాగైనా పలాసలో ఇండియా కూటమి గెలుపు కోసం కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మజ్జి త్రినాథ్‌బాబుకు మందన, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లో రాజకీయంగా మజ్జి కుటుంబంలో సత్సంబంధాలు ఎక్కువుగా ఉన్నాయి. అయితే దీనిని ఓటు రూపంలో మలుచుకునేందుకు ఆయన తనవంతు ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా రాబోయే ఎన్నికలకు పలాస నియోజకవర్గంలో అందరి మదిలో ఉత్కంఠ నెలకొనే పరిస్థితులు ఉన్నాయి. నియోజకవర్గంలో 2,18,208 ఓట్లు ఉండగా, అందులో కళంగ సామాజిక తరగతికి చెందిన ఓట్లు సుమారు 50 వేలు పైగా ఉన్నాయి. దీంతో మూడు పార్టీలు కళింగ సామాజిక తరగతికి చెందిన ఓట్లు పైనే దృష్టి పెట్టాయి. ఏదేమైనానప్పటికీ పలాసలో గెలుపు ఎవ్వరికీ అంతా సునాయాసం కాదని రాజకీయ అనుభవజ్ఞులు భావిస్తున్నాయి.

DATE OF BIRTH CHANGE

Mrs. **KADAMBALA PRAMEELA RANI** is Legally wedded spouse of No JC 763771W RANK - Ex Sub (Hony CAPT) Name - **KADAMBALA JOGARAO** Presently Residing at Street, Shivaji Nagar, H.No.15-1404, Palasa, District Srikakulam, Andhra Pradesh pin 532221 have changed my DOB from **23-08-19981 to 18-08-1984**.

అన్నాచెల్లెలకు బంగారు పతకాలు

అభినందిస్తున్న రామినాయుడు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

దేశవ్యాప్తంగా ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ (ఐఎన్‌టిఎస్‌ఒ) నిర్వహించిన పరీక్షలో బలగలోని చైతన్య స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. జనవరిలో జరిగిన పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బంగారు పతకాలు, కంపాస్ బాక్సులు, ఇతర బహుమతులు అందించారు. ఈ పరీక్షల్లో అన్నాచెల్లెళ్లు బంగారు పతాకాలు సాధించారు. తొమ్మిదో తరగతి విద్యార్థి దుగ్గివలస అకిరానందన్, ఏడో తరగతి విద్యార్థి దుగ్గివలస అభిసాత్విక బంగారు పతకం సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను విద్యా సంస్థల రీజనల్ ఇన్‌ఛార్జి రామానాయుడు, డీన్ జగదీష్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అభినందించారు. ఐఎన్‌టిఎస్‌ఒ సంస్థ ఆంగ్లం, గణితం, సైన్స్ సబ్జెక్టుల్లో జాతీయస్థాయిలో విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తోందని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థుల విస్తృత, అంతర్రాష్ట్ర సమన్వయంతో పాటు అంతర్జాతీయ గణితం, ఇంగ్లీష్, గణితం, సైన్స్, జనరల్ నాలెడ్జ్ సబ్యక్టుల్లో సామర్థ్యాన్ని సమగ్రంగా అంచనా వేస్తోందన్నారు.

నందిగాం : పెద్దతామరాపల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న నూరుల్ కమర్

పోలింగ్ కేంద్రాలు పరిశీలన

ప్రజాశక్తి- టెక్కలి

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాల్ని టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ గురువారం పరిశీలించారు. ఈ మేరకు మండలంలోని నర్సింగపల్లి, ముఖలింగాపురం, గూడేం గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎన్నికల సిబ్బంది ఉండేందుకు కావాల్సిన మౌలిక సదుపా యాల కల్పనతో పాటు, ఓటింగ్‌కు వచ్చే ఓటర్లకు మౌలిక సదుపాయాలు కల్పన వంటి అంశాలపై పరిశీలించి పర్యవేక్షించారు. వికలాంగులు ఓటింగ్ లో పాల్గొనేందుకు వీలుగా ర్యాంప్ నిర్మాణాలు వంటి వాటిని పరిశీలించారు. ఎన్నికల సమయం లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా అందుకు సన్నద్ధంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఈయనతో పాటు తహశీల్దార్ బాలమురళీకృష్ణ, బిఎల్ఒ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

నందిగాం: మండలంలోని పెద్దతామరాపల్లి, చిన్నతామరాపల్లి, కర్లపూడి, పోతులూరు, ఆర్.జె.బొడ్డపాడు, కోమటూరు పోలింగ్ కేంద్రాలను టెక్కలి సబ్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్ గురువారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత గురించి ఆరా తీశారు. ఈయన వెంట తహశీల్దార్ వి.పద్మావతి, ఎంపిడిఒ జి.శివప్రసాద్, కిరణ్ ఉన్నారు.

పేరు మార్చడమైనది

నక్క పార్వతి, W/o బైరి అసిరినాయుడుతో కొన్నేళ్ల క్రితం వివాహమైనది. నక్క పార్వతి పేరుమీదన శ్రీకాకుళం మండలం, రాగోలు గ్రామం, రాగోలు బ్రాంచి పోస్టాఫీసులో **RAPEA-2994782 (2) 2730852 (3) 2730926 (4) 2730980 (5) 2731028 (6) 2731067 (7) 2731103 8) 273 1128 (9) 2731202 (10) 2731300** పాల సీలు కలవు. బైరి ప్రమీల, W/o బైరి అసిరినాయుడు గా పేరు మార్చడమైనది. ఇక నుండి బ్యాంకు లావా దేవీలు, పోస్టల్, ఇతరత్రా ఆస్తి వ్యవహారాలుకు ఈ పేరును వినియోగించుకుంటున్నామని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాం.

ఇట్లు

బైరి ప్రమీల,W/o అసిరినాయుడు

రాగోలు గ్రామం, పోస్టు,

శ్రీకాకుళం మండలం, జిల్లా, పిన్-532484.

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

భారత రాజ్యాంగ హక్కుల్లో ప్రతి పౌరుడికీ కల్పించిన ప్రధాన హక్కు ఓటు అని, దానిని వజ్రాయుధంగా మలచి ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ జె.రమేష్‌బాబు పిలుపునిచ్చారు. ఎపిఎం కమలకుమారి పాండ్యన్ అధ్యక్షతన సరుబుజ్జిలిలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో నిర్భయంగా, స్వచ్ఛగా వినియోగించుకోవాలన్నారు.

కొత్తూరు మండలంలోని అడ్డంగి, బాపడగూడల్లో ఓటు హక్కు వినియోగంపై స్వచ్ఛంద సంస్థ, వెలుగు ఆధ్వర్యాన అవగాహన కల్పించారు. ఓటు లేని 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటు ద్వారా మంచి నాయుడిని ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏరియా కో-ఆర్డినేటర్ పాలక నాగేశ్వరరావు, సునీతలు పాల్గొన్నారు.

సోంపేట : ఓటు హక్కు వినియోగంపై గొల్ల ఊరు, ఉప్పలం గ్రామాల్లో అధికారులు అవగాహనా ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుసుకుని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటేనే ప్రజాస్వామ్యం విజయ వంతమవుతుందని తెలిపారు అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విఆరఒలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

సోంపేట : మానవహారం నిర్వహిస్తున్న మహిళలు

సోంపేట : ప్రతిజ్ఞ చేస్తున్న మహిళా సంఘ సభ్యులు

వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

కోటబొమ్మాళి మేజరు పంచాయతీ పరిధిలోని 52న మంది వాలంటీర్లు గురువారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ఈ రాజీనామా పత్రాలను ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, సర్పంచ్ కాళ్ల సంజీవరావు అధ్యక్షతన స్థానిక సచివాలయ కార్యదర్శి చింతాడ శ్రీనివాస్‌కు అందజేశారు. గత ఐదేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి సేవ చేస్తుంటే తమపై రాజకీయ పార్టీలు నిందలు వేస్తున్నారని అన్నారు. వృద్ధులకు పింఛన్లు ఇవ్వకుండా తమను అడ్డుకోవడం కలత చెందామన్నారు. కార్యక్రమంలో మండల విప్ బొడ్డు అప్పన్న, వైసిపి నాయకులు పేడాడ వెంకటరావు, బోయిన కృష్ణారావు పాల్గొన్నారు.

పాతపట్నం : పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని 3 సచివాలయాల్లో 121 మంది వాలంటీర్లకు గాను, 69 మంది రాజీనామా చేశారు. ఈ రాజీనామా పత్రాలను ఎంపిడిఒ కె.రామకృష్ణరాజుకు అందజేశారు.

శ్రీకాకుళం రూరల్ : చింతాడ సచివాలయానికి సంబంధించిన 32 మంది వాలంటీర్లు ఆమదాలవలస మున్సిపల్ కమిషనర్‌కు రాజీనామా పత్రాలను అందజేశారు.

కోటబొమ్మాళి : రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న వాలంటీర్లు

పాతపట్నం : రాజీనామా పత్రాలను చూపిస్తున్న వాలంటీర్లు

BEFORE THE HONOURABLE DISTRICT REGISTRAR OF CHITS/ARBITRATOR AT SRIKAKULAM. ACP No.119/2023

BETWEEN:
M/s Vajrankura Chit Funds Private Limited, represented by its Authorized person, by name, Mr. Md. Gouse Mohiuddin.
...DISPUTANT/ CLAIMANT
AND:
Suvvari Padma and Others
...OPPOSITE PARTIES
To,
OPP3: Mr. Josyula Murali Mohan, S/o Venkateswara Rao, Occ: Asst Engineer T.S.P.G.C Ltd., Srisailam, R/o D.No: 2-258, Ladak Bazar, Madhira, Khammam Dist- 507203

Please take notice that the above named disputant filed the above Arbitration Claim Petition against you for recovery of claim amount, and the above matter is stands posted to **26-04-2024** for your appearance, and you are to appear on aforesaid date before the Deputy Registrar of chits, Srikakulam at about **10.30 a.m** in person or through pleader, otherwise the above matter will decide against you.

(By Order of the Deputy Registrar of Chits)

SAKALABHAKTULA SAIKISHORE
Advocate for Disputant,
Srikakulam,
Cell: 9493659846.

BEFORE THE HONOURABLE DISTRICT REGISTRAR OF CHITS/ARBITRATOR AT SRIKAKULAM. ACP No.120/2023

BETWEEN:
M/s Vajrankura Chit Funds Private Limited, represented by its Authorized person, by name, Mr. Md. Gouse Mohiuddin.
...DISPUTANT/ CLAIMANT
AND:**Yerra Appalaraju and Others**
...OPPOSITE PARTIES
To,
OPP-2: Mr. Vamaravelli Uma Maheswara Rao, S/o Damodhar Rao Occ: School Asst (Maths) ZPHS Karavanja (V), R/o D.No. 4-1-133/2 Gnana Jyothi School street, Maruthinagar-2, Narasannapeta Town & Mandal, Srikakulam

Please take notice that the above named disputant filed the above Arbitration Claim Petition against you for recovery of claim amount, and the above matter is stands posted to **26-04-2024** for your appearance, and you are to appear on aforesaid date before the Deputy Registrar of chits, Srikakulam at about **10.30 a.m** in person or through pleader, otherwise the above matter will decide against you.

(By Order of the Deputy Registrar of Chits)

SAKALABHAKTULA SAIKISHORE
Advocate for Disputant,
Srikakulam,
Cell: 9493659846.

BEFORE THE HONOURABLE DISTRICT REGISTRAR OF CHITS/ARBITRATOR AT SRIKAKULAM. ACP No.121/2023

BETWEEN:
M/s Vajrankura Chit Funds Private Limited, represented by its Authorized person, by name, Mr. Md. Gouse Mohiuddin.
...DISPUTANT/ CLAIMANT
AND: **Botu Kumar and Others**
...OPPOSITE PARTIES
To,
OPP-5: Ponnada Srinivasa Rao, S/o. P. Venkata Rao, Police Constable, APEPDCL Circle Office, Srikakulam, R/o D.No. 7-1-141, Pathinavani Street, Amudalavalasa. Srikakulam Dist-532185.

Please take notice that the above named disputant filed the above Arbitration Claim Petition against you for recovery of claim amount, and the above matter is stands posted to **26-04-2024** for your appearance, and you are to appear on aforesaid date before the Deputy Registrar of chits, Srikakulam at about **10.30 a.m** in person or through pleader, otherwise the above matter will decide against you.

(By Order of the Deputy Registrar of Chits)

SAKALABHAKTULA SAIKISHORE
Advocate for Disputant,
Srikakulam,
Cell: 9493659846.

మాట్లాడుతున్న మల్లేశ్వరరావు

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా

ప్రజాశక్తి- రణస్థలం

కాంగ్రెస్‌తోనే ప్రత్యేకహోదా సాధ్యమని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కరిమజ్జి మల్లేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో గణేష్ కాంప్లెక్స్‌లో గురువారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రతి పేదకుటుంబంలో ఒక మహిళలకు ప్రతినెల రూ.8333, రైతు పెట్టుబడి మీద 50 శాతం లాభంతో మద్దతు ధర, మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా 30 లక్షలు, రాష్ట్రం ద్వారా 2.25 లక్షలు ఉద్యోగాలు వంటివి అందించనున్నట్లు తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన పథకాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అసిరప్పుడు, వెంకటనాయుడు, జగన్నాథం, వివిధ సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి అప్పలరాజు

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి- పలాస

పలాస మంత్రి కార్యాలయంలో గురువారం రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు సమక్షంలో టిడిపి నుంచి పలువురు వైసిపిలో చేరారు. వారికి మంత్రి సీదిరి అప్పలరాజు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కొవ్వూరు వినోద్ కుమార్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో 30వ వార్డు నుంచి 60 మంది యువకులు టిడిపి నుంచి వైసిపిలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జి వినోద్, ఎఎంసి చైర్మన్ పి.వి.సతీష్, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, తలగాన కిషోర్, నాయకులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు స్పందన

ప్రజాశక్తి- పలాస

కాశీబుగ్గ విద్యావాహిని కళాశాలలో హైదరాబాద్ దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్ కంపెనీ గురువారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. జాబ్‌మేళాకు బిఎస్‌సి కెమిస్ట్రీ, బీఫార్మసీ, బీటెక్ కెమికల్, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఎంఫార్మసీ అర్హత కలిగిన 150 మంది అభ్యర్థులు హాజరయ్యారు. దివీస్ ప్రతినిధులు పూర్ణ ప్రసాద్, రాజేష్‌లు ధ్రువపత్రాలను పరిశీలించి మౌఖిక పరీక్ష నిర్వహించారు. త్వరలోనే నియామక అభ్యర్థులకు సమాచారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పైల తిరుమలరావు, ప్రిన్సిపాల్ ఎ.గిరిబాబు, ఎఒ యమున, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రమాణం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

ఎపిటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

సిపిఎస్ రద్దు చేస్తున్నట్లు మేనిఫెస్టోలో పెట్టాలని ఎపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.వి.అనంతాచార్యులు డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మండల నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలూ సానుకూలంగా స్పందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా పిట్ట శంకర్, జి.ఉమామహేశ్వరరావు, గౌరవ అధ్యక్షులుగా ఎస్.విశ్వనాథ్, ఇతర కార్యవర్గ సభ్యులుగా సూర్యారావు, సత్తమయ్య, రవీంద్రబాబు, మణిచంద్ర, చంద్రశేఖర్, మధు, ఢిల్లి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బి.వి.జి.కె.ఆచార్యులు, శ్రీహరి, శశిభూషణ్, గణేష్ పాల్గొన్నారు.

రేపట్నుంచి వార్షిక పరీక్షలు

ప్రజాశక్తి- టెక్కలి

రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్, గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో ఈ ఏడాదికి సంబంధించి వార్షిక పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. వాస్తవానికి ఏప్రిల్ రెండో వారం నుంచి ప్రారంభం కావాల్సి ఉన్నా... ఈ ఏడాది ముందస్తుగానే పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే ఈ నెలలో సెలవులు కూడా అధికంగా ఉండడంతో పరీక్షలు ముందస్తుగా ప్రారంభించినట్లు సమాచారం. ఒకటి నుంచి 9వ తరగతి వరకు వార్షిక పరీక్షలు జరగనున్నాయి. ఈ నెల 19తో ముగియనున్నాయి. ఇందుకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు మండల రీసోర్సు కేంద్రం నుంచి పాఠశాలల సముదాయాలకు చేరాయి. అక్కడ నుంచి సంబంధిత పాఠశాలలకు ప్రశ్నాపత్రాలు చేరనున్నాయి.

వాలంటీర్లను రెచ్చగొడుతున్న వైసిపి

శ్రీకాకుళం అర్బన్: రాష్ట్రంలో వాలంటీరు వ్యవస్థను టిడిపి ఏనాడూ వ్యతిరేకించలేదని, వైసిపి నాయకులే వాలంటీర్లను రెచ్చగొడుతున్నారని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పి.ఎం.జె.బాబు అన్నారు. నగరంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. వాలంటీర్లను రెచ్చగొట్టడం ద్వారా రాజకీయంగా వైసిపి లబ్ధిపొందాలని చూస్తోందని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులే పింఛన్లు పంపిణీ చేయాలని, పూర్తిస్థాయి ఉద్యోగులు కాని వాలంటీర్లను కాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని అన్నారు. దాన్ని మసిపూసి మాఏడు కాయ చేస్తూ వైసిపి విష ప్రచారం చేస్తోందన్నారు. సమావేశంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు గోర అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న వాలంటీర్ అనిల్ కుమార్ (వృత్తంలో)

ఎన్నికల ప్రచారంలో వాలంటీర్

ఆమదాలవలస: మండలంలోని కొత్తవలసలో 1వ వార్డు గ్రామ వాలంటీర్ గురుగుబెల్లి అనిల్ కుమార్ వైసిపి ప్రచారంలో అధికారికంగా పాల్గొనడంతో ప్రతిఒక్కరూ అవాక్కయ్యారు. గురువారం ఉదయం స్పీకర్ తమ్మినేని సీతారాం ఆయన సొంత గ్రామం తొగరాంలో ఇంటింటా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ప్రచారం ప్రారంభం నుంచి చివరి వరకు వాలంటీర్ అనీల్ కుమార్ పాల్గొని వైసిపికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరడంతో అక్కడ ఉన్న వారంతా అవాక్కయ్యారు. ఒకవైపు ఎన్నికల కమిషన్ పదేపదే వాలంటీర్లు ఎన్నికల ప్రచారంలో, సభల్లో పాల్గొనకూడదని చెబుతున్నప్పటికీ వాలంటీర్లు పెడచెవిన పెట్టడం పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇటువంటి వాలంటీర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సంక్షేమానికి మరోసారి మద్దతివ్వాలి

ఆమదాలవలస : పోస్టర్‌ను అందజేస్తున్న స్పీకర్ సీతారాం

సోంపేట : ప్రచారం చేస్తున్న విజయ

ప్రజాశక్తి- ఆమదాలవలస

సిఎం జగన్మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. గురువారం మండలంలోని తొగరాం పంచాయతీ పరిధిలోని నారిపేట, ఇసకలపేట, దిబ్బలపేట, తొగరాంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో మరోసారి తనకు ఓటువేసి బలపర్చాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాల కాలంలో అవినీతి లేని పాలనను అందించి సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేసిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్‌పిటిసి బెండి గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, మండల సచివాలయాల కో-ఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్ బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెళియాపుట్టి: మండలంలో పరశురాంపురం పంచాయతీ పరిధిలో గురువారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్, జెడ్‌పిటిసి గూడ ఎండయ్య, వైస్ ఎంపిపి ఎస్.ఆదినాయుడు, పల్లి యోగి, స్థానిక సర్పంచ్ టి.ప్రసాదరావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనపాన రాజశేఖర్ రెడ్డి, ఎస్.సుభాష్, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

సోంపేట : మండలంలోని బారువా పంచాయతీలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డిని మరలా ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి తడక యశోద, ఎంపిపి దాసు, నాయకులు ఎస్.భాస్కరరావు, బి.శ్రీకష్ణ, ఎం.రాజారావు, వై.రజిని, ఎం.సునీత, టి.జోగారావు, అమర లోకనాథం, టి.ధర్మారావు, జి.శంకరరావు పాల్గొన్నారు.

పోలాకి: అంపలాం పంచాయతీలో తన తండ్రి ధర్మాన కృష్ణదాస్‌ను గెలిపించాలని కోరుతూ తనయులు కృష్ణచైతన్య, రామలింగంనాయుడు ప్రచారం చేపట్టారు. జగనన్న సంక్షేమ పాలనకు మరోసారి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటించి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ముద్దాడ భైరాగినాయుడు, పార్టీ అధ్యక్షులు కణితి కృష్ణారావు, జెసిఎస్ కన్వీనర్ కణితి సత్తిబాబు, వైస్ ఎంపిపి తోట అప్పారావు, తాతారావు, మండల విభాగం అధ్యక్షుడు రెంటికోట త్రినాథరావు, సర్పంచ్ వ్యాపార జ్యోతి, ధర్మారావు, ఎంపిటిసి కొమరపు సత్యవతి, నారాయణమూర్తి, రామారావు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శాంతి

పలాస: కాశీబుగ్గ సూదికొండ ప్రాంతంలో వైసిపి నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. పలాస నియోజకవర్గంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజును అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. అప్పలరాజును గెలిపిస్తే మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారన్నారు. వైసిపి నాయకులు బడగల బల్లయ్య, శిష్టి గోపి, నాయకులు, పాల్గొన్నారు.

టెక్కలి రూరల్: టెక్కలి ఎన్‌టిఆర్ కాలనీలో వైసిపి అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు చింతాడ మంజు, సర్పంచ్ గొండెలి సుజాత, ఎంపిటిసిలు కూన పార్వతి, పీత హేమలత, వాకాడ శ్రీధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కిల్లి అజయ్, జెసిఎస్ కన్వీనర్ సిగిలిపల్లి మోహనరావు, యువజన అధ్యక్షుడు రాంపాత్రుని మురళి, పిఎసిఎస్ అధ్యక్షుడు సత్తార్ సత్యం, టెక్కలి టౌన్ అధ్యక్షుడు తమ్మన్న, కిరణ్‌కుమార్, చంటి పాల్గొన్నారు.

కొత్తూరు : స్థానిక అల్లువీధి, బపనవీధి, మెదరవీధి, ఎస్‌సి వీధి, మునకాల వీధుల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతికి మద్దతుగా వైసిపి నాయకులు ఓంశ్రీకృష్ణ, కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, సర్పంచ్‌లు పి.సాధుబాబు, ధర్మారావు, ఎంపిటిసిలు వి.లక్ష్మీనారాయణ, జి.ఆనందరావు, ఎ.నాగేశ్వరరావు, ఎల్.తిరుపతిరావు, బి.శ్రీను పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధి టిడిపితోనే సాధ్యం

సరుబుజ్జిలి: రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి టిడిపితోనే సాధ్యమని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. గురువారం సరుబుజ్జిలి మండలంలోని అమృత లింగానగరం వద్ద మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడచిన ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అంటే ప్రజలు ఆయన మాటలు నమ్మి అధికారాన్ని అప్పగించారని, తీరా అధికారంలోకి వచ్చాక మొట్టమొదటిగా ప్రజావేదిక కూల్చివేతతో పాలన ప్రారంభించి రాష్ట్రంలో ఉన్న వనరులన్నీ తెగనమ్మి నిలువు దోపిడీ చేసారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అభివృద్ధి నూతన పరిశ్రమలు ఏర్పాటు లేకుండా పోయాయన్నారు. సంపద సృష్టించకుండా అప్పులు తెచ్చి ఎన్నేళ్లు సంక్షేమాన్ని కొనసాగిస్తారని ప్రశ్నించారు. ప్రజలు చంద్రబాబు నాయకత్వం కావాలని ఎదురు చూస్తున్నారని, అందరూ కలిసికట్టుగా టిడిపిని గెలిపించి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ సూరపనాయుడు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు అంబల్ల రాంబాబు, శివ్వాల సూర్యం, కిల్లి సిద్ధార్థ, పల్లి సురేష్, పేడాడ మణికుమారి, బిజెపి, జనసేన మండల అధ్యక్షులు గోవిందరావు, మురళీమోహన్ పాల్గొన్నారు.

లోకేష్‌కు గుర్తింపు

మండలంలోని నెల్లిమెట్టకు చెందిన విద్యావంతుడు, టిడిపి నాయకుడు కంచరాపు లోకేష్‌కు టిడిపి ప్రత్యేకంగా గుర్తించింది. రాష్ట్రంలో టిడిపి రూపొందించిన యాప్ ద్వారా లోకేష్ వివిధ మాధ్యమాల్లో లెవెల్ సిక్స్ నమోదు కార్యక్రమంలో లక్ష పాయింట్లు సాధించాడు. ఈ మేరకు రాష్ట్ర టిడిపి కార్యాలయం నుంచి సోషల్ మీడియా విధానంలో లోకేష్ ప్రత్యేక స్థానాన్ని సాధించడాన్ని గుర్తించి టిడిపి ఎన్నికల గుర్తు సైకిల్ చిహ్నాన్ని బహుకరించగా దానిని గురువారం టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ లోకేష్‌కు అందిస్తు అభినందించారు.

బూర్జ: మండలం కొల్లివలస జంక్షన్ సమీపంలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా శక్తి సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వంశధార, నాగావళి నదుల అనుసంధానం పనులను పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు, టిడిపి మండల మహిళా అధ్యక్షులు కాంతమ్మ, అధ్యక్షుడు రావులపల్లి రాంజీ, మాజీ జెడ్‌పిటిసి రామకృష్ణ నాయుడు, టిడిపి సమన్వయకర్తలు మొదలవలస రమేష్, జనసేన నాయకులు కొత్తకోట నాగేంద్ర, జయరాం రమేష్, విక్రం, బిజెపి నాయకులు, టిడిపి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

బూర్జ : మాట్లాడుతున్న రవికుమార్

టిడిపిలో పలువురు చేరిక

కోటబొమ్మాళి : టిడిపిలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజాశక్తి- పలాస

టిడిపి కార్యాలయంలో గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష సమక్షంలో మందస మండలం సువర్ణపురం పంచాయితీ నాతుపురం, బోడ్లూరులో వైసిపి నుంచి 30 కుటుంబాలు టిడిపిలో చేరారు. వారికి శిరీష పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బొడ్డు జోగరావు, గేదల చంద్రయ్య, గేదల మోహినీ, జుత్తు హేమశ్వరరావు, జుత్తు కవిత, బొడ్డు సూరినాయణ, యాదవరావు తదితరులు ఉన్నారు. టిడిపి నాయకులు శిర్ల కృష్ణ, భావన దుర్యోధన, ముంజేతి చంద్రశేఖర్, పండా, భాస్కరరావు, నవీన్, జి.కె.నాయుడు పాల్గొన్నారు.

మందస మండలం లోహరిబంద పంచాయతీ గొల్లల పాలెంలో 50 మంది వైసిపి కార్యకర్తలు శిరీష ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వైసిపి వైస్ సర్పంచ్ తెప్పల పోలయ్య, ముడిమించి పూర్ణయ్య, నర్తు రామారావు ఉన్నారు. కార్యక్రమంలో దాసరి తాతారావు, మామిడి తాతారావు, అందాల రామారావు, రుద్రయ్య పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ నాయకుల మద్దతు

టిడిపి కార్యాలయంలో గౌతు శిరీషకు ఎంఆర్‌పిఎస్ నాయకులు మద్దతు తెలిపారు. శిరీష గెలుపే లక్ష్యంగా పని చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎంఆర్ పిఎస్ అధ్యక్షుడు లోపింటి తేజేశ్వరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాణా శ్రీనివాసరావు, జిల్లా మాజీ అధ్యక్షులు దాసరి తిరుమలరావు, జిల్లా అధికార ప్రతినిధి కంటపాక హిమశేఖర్, నత్తల రవి, మీల జోగరావు, బోనెల భైరాగి, రాజారావు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు సమక్షంలో నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో మండలంలోని చిట్టేవలస పంచాయతీ చవితిపేట, భగీరథపేట గ్రామాలకు చెందిన వైసికి చెందిన 20 కుటుంబాలు గురువారం టిడిపిలో చేరారు. వీరికి టిడిపి కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కూన అప్పన్న, కూన శ్రీనివాస్, కూన రామినాయుడు, కూన నరేష్, కూన తవిటినాయుడు, కూన నారాయణరావు, అప్పలనాయుడు, ఎవ్వరి మల్లేష్, ఎవ్వారి కృష్ణారావు, సంపతిరావు ప్రకాష్ ఉన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపిపి తర్ర రామకృష్ణ, మండల అధ్యక్షులు పినకాన అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పలాస : పార్టీలో చేరిన వారితో శిరీష

'ఉపాధి' పనులను గుర్తించాలి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ప్రతి గ్రామంలో ఉపాధి పనులు జరగాలని, అందుకోసం పనులను గుర్తించాలని ఎన్ఆర్ఇజిఎస్ ఎపిడి శైలజ అన్నారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఫీల్డ్ అసిస్టెంట్లుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు నివారణకు ఉపాధిహామీ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని సూచించారు. ఎండలు తీవ్రత దృష్ట్యా పనులు జరుగుతున్న చోట జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉపాధి కూలీలు వనులకు ఉదయం 6.30 నుంచి 10.30 మధ్య, తిరిగి మధ్యాహ్నం 3.30 తరువాత హాజరయ్యేలా చూడాలన్నారు. పని జరిగే చోట నీడ కల్పించడంతో పాటు తాగునీరు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ డిక్కల తిరుమలరావు, ఎపిఒ పిట్ట కేశవరావు, ఎసి బి.హరినాథరావు పాల్గొన్నారు.

క్రూయిజర్ టైజర్ విడుదల

ప్రజాశక్తి- శ్రీకాకుళం

టొయోటా అర్బన్ క్రూయిజర్ టైజర్‌ను టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం)ను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా పెద్దపాడు రోడ్‌లోని లీలాకృష్ణ టొయోటా షోరూంలో వర్చ్యువల్ సమావేశం ద్వారా కొత్త ఆవిష్కరణపై టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎ-ఎస్ యువి విభాగంలోకి కంపెనీ రీ-ఎంట్రీని గుర్తు చేస్తూ, పూర్తి సరికొత్త టొయోటా అర్బన్ క్రూయిజర్ టైజర్ ఆధునిక స్టైలింగ్, అత్యాధునిక ఫీచర్లు సాంకేతికతలను కలిగి ఉందని చెప్పారు. కార్యక్రమంలో టొయోటా కిర్లోస్కర్ మోటర్ ఎండీ, టొయోటా మోటర్ కార్పొరేషన్ రీజినల్ హెడ్ మసకాజు యోషిమురా హిల్ హక్షల్డ్ అసిస్ట్‌తో వెహికల్ స్టెబిలిటీ కంట్రోల్, ఇతర అధునాతన ఫీచర్లు, రోల్ ఓవర్ మిటిగేషన్ సురక్షితమైన డ్రైవింగ్ అనుభవాన్ని నిర్ధారిస్తాయని అన్నారు.

పర్యావరణ హిత జీవనశైలి అలవర్చుకోవాలి

లావేరు: పర్యావరణ హిత జీవన శైలి అలవర్చుకోవాలని ఎపి నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా కో-ఆర్డినేటర్ పూజారి గోవిందరావు కోరారు. బుడుమూరు ఉన్నత పాఠశాలలో గురువారం పర్యావరణ విద్యపై 8, 9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. మిషన్ లైఫ్ 2023-28లో భాగంగా పర్యావరణ హిత జీవన శైలిని విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ, ఎపి ప్రభుత్వం ఆధ్వర్యంలో పర్యావరణ విద్యా కార్యక్రమం (ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం) అమలు చేయడం జరుగుతుందని, పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఎస్.కె.ప్రసాదరావు మాట్లాడుతూ పర్యావరణంలో వస్తున్న మార్పులు, కాలుష్య కారకాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. జెవివి రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మొక్కలు పెంచాల్సిన ఆవశ్యకతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన, చిత్రాలేఖనం పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పర్యావరణ వేత్త కూన రామం, రూబెన్, కిషోర్, బుడుమూరు, అదపాక, మురపాక ఉన్నత పాఠశాలలు, తామాడ మోడల్ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గోవిందరావు

ఇచ్ఛాపురంలో వేడెక్కని ఎన్నికల ప్రచారాలు

ప్రచారం చేస్తున్న అశోక్

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

వచ్చే ఎన్నికల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పోటీ చేసే ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థులు ఖరారయ్యాయి. అయినా ఇంకా ఎన్నికల ప్రచారం వేడెక్కలేదు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పోటీ చేసే అభ్యర్థుల ఒక ప్రణాళికాబద్ధంగా నాలుగు మండలాలు మున్సిపాలిటీల పరిధిలో ప్రచారాలు ప్రారంభించినా పూర్తిస్థాయిలో జరగడం లేదన్న చర్చ సాగుతుంది. వైసిపి అభ్యర్థి పిరియా విజయ భర్త సాయిరాజ్, టిడిపికి ఎమ్మెల్యే బెందాళం అశోక్ భార్య నిలోత్పల, మారో వైపు టిడిపి అభ్యర్థి బెందాళం అశోక్ నాలుగు మండలాలు, మున్సిపాలిటీలో ప్రచారాలు చేస్తున్నారు. రెండు ప్రధాన పార్టీలు చేస్తున్న ప్రచారాలు మొక్కుబడిగా జరుగుతున్నట్లు కనిపిస్తుంది. ఇప్పటి నుంచే స్పీడ్ పెంచితే పోలింగ్ సమయానికి చేతులెత్తే పరిస్థితి ఉండకూడదని భావిస్తున్నట్లు కనిపిస్తుంది. అందుకే ఎన్నికల ప్రచారాలు నామమాత్రంగా చేస్తున్నట్లు కనిపిస్తోంది. అధికార వైసిపిలో ఇప్పుడిప్పుడే అలకలు వదిలి పార్టీ ప్రచారాలు, మీడియా సమావేశాల్లో కనిపిస్తున్నారు. అందరినీ ఒక తాటిపైకి తీసుకురావడంలో సాయిరాజ్ మంత్రాంగం గట్టిగానే పనిచేసింది. ఈ కలయిక చివరి పోలింగ్ వరకు ఉంటుందా? లేదా? మధ్యలో చెయ్యి ఇస్తారా? వేచి చూడాలి. మారో వైపు టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా బెందాళం అశోక్‌కి జనసేన పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటించి ప్రచారంలో కనిపిస్తున్నారు. బిజెపి నాయకులు ఇంకా టిడిపితో జత కట్టలేదు. మూడు పార్టీలకు సంబంధించి ఉమ్మడి సమన్వయ కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. రానున్న ఎన్నికల ఇరువురికి కీలకమనే చెప్పాలి. అశోక్ గెలిస్తే హేట్రిక్ అవుతుంది. ఏదేమైనా ఇంకా ఎన్నికల ప్రచారాలు చప్పగా సాగుతున్నాయి.

ప్రచారం చేస్తున్న విజయ

హరి మృతదేహం

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

మండలంలోని అలికాం - బత్తిలి ప్రధాన రహదారి రొట్టవలస గ్రామ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కోట హరి (25) మృతి చెందినట్లు ఎస్ఐ బి.నిహార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు హిరమండలం మండలం రెల్లివలసకు చెందిన హరితో పాటు మరో యువకుడు బైక్‌పై ఆమదాలవలస నుంచి సరుబుజ్జిలి వైపు వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. రొట్టవలస సమీపంలోకి బైక్ వచ్చేసరికి ట్రాక్టర్ ఒక్కసారిగా పొలంలో నుంచి రోడ్డుపైకి అడ్డంగా రావడంతో ద్విచక్ర వాహనదారులు ట్రాక్టర్‌ను ఢీకొనడంతో హరి సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న మరో వ్యక్తికి తీవ్రగాయాలు కావడంతో 108 వాహనంలో జిల్లా కేంద్రంలోని సర్వజన ఆస్పత్రికి తరలించారు. మృతుడు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నిహార్ తెలిపారు.



మెట్టూరులో సంచరిస్తున్న ఎలుగు

ఎలుగు సంచారం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ఉద్దానం ప్రాంతం మెట్టూరులో బుధవారం అర్ధరాత్రి ఎలుగు వీధుల్లో సంచారంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇదే గ్రామంలో పాడుబడిన ఇంట్లోకి ఎలుగు దూరడంతో డిఎఫ్ఒ నిషాకుమారి ఆధ్వర్యంలో ఆపరేషన్ భల్లోకం విజయవంతంగా నిర్వహించి పట్టుబడిన ఎలుగును విశాఖపట్నం జూకు తరలించారు. రాత్రివేళ వీధిలో సంచరిస్తున్న ఎలుగును చూసి ప్రాణ భయంతో ప్రజలు ఇళ్లల్లోకి పరుగులు తీసారు. గ్రామంలో కొద్దిసేపు అటు ఇటు తిరిగిన ఎలుగు సమీపంలోని జీడితోటల్లోకి మెల్లగా జారుకుంది. గ్రామ యువకులు ఎలుగు సంచారాన్ని సెల్‌ఫోన్‌లో వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో హల్‌చల్ చేసాయి. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు గురువారం గ్రామానికి చేరుకొని ప్రజలను అప్రమత్తం చేసారు. జీడి తోటలకు ఒంటరిగా వెళ్లవద్దని రైతులకు సూచించారు. ఇటీవల చీపురుపల్లి పంచాయతీ అనకాపల్లికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఎలుగు దాడిలో మృతి చెందారు. ఉద్దానంలో ప్రజలు బయటకు రావాలంటేనే ప్రాణ భయంతో హడలిపోతున్నారు. అటవీశాఖ అధికారులు ఎలుగుల సంచారంపై ప్రత్యేక శ్రద్ధ కనపర్చి ఉద్దానంలో ప్రాణనష్టం జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న ప్రసాద్ పట్నాయక్

ఆలయ భూములు ఆక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి- కొత్తూరు

ఆలయ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవని దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ బి.ఆర్.వి.వి.ప్రసాద్ పట్నాయక్ హెచ్చరించారు. మండలంలోని కర్లెమ్మలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సంబంధించి మూడెకరాల ఐదు సెంట్ల భూమి ఉంది. దీనిని ఆక్రమించుకునేందుకు సిద్ధమయ్యారు. దీనిపై స్థానికులు దేవాదాయశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించి గురువారం ఆలయ భూమిని పరిశీలించారు. వెంటనే హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. అలాగే సర్వే ఫోల్స్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈయనతో పాటు దేవాదాయ ఇన్‌స్పెక్టర్ వెంకటరావు, ప్రభాకరరావు ఉన్నారు.

పింఛన్ల పంపిణీ పరిశీలన

ప్రజాశక్తి- సోంపేట

మండలంలోని సోంపేట, జింకిభద్ర, పెంకిలి, పలాసపురం, బారువ తదితర సచివాలయాల వద్ద చేపడుతున్న పింఛను పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిడిఒ కె.రామారావు గురువారం పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. పింఛనుదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈయనతో పాటు స్థానిక సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై ప్రచారం చేయాలి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

వైసిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై ఇంటింటికీ వెళ్లి కార్యకర్తలు ప్రచారం చేయాలని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. వైసిపి కార్యాలయంలో కార్యకర్తలతో, నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి అభ్యర్థి పిరియా విజయ గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బోర పుష్ప, జెడ్‌పిటిసి ఉప్పడ నారాయణమ్మ, మండల పార్టీ అధ్యక్షులు పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, మండల జెసిఎస్ అధ్యక్షులు ఆశి పురుషోత్తం, జెసిఎస్ కన్వీనర్ రంపత్ని చిట్టిబాబు, మోహనరావు పాల్గొన్నారు.

ముఖ ద్వారం

ముఖద్వారం ప్రతిష్ట

కవిటి: మండలంలోని ప్రగడపుట్టుగ కూడలి వద్ద ఉన్న గుండమ్మ తల్లి వద్ద మండపం, ముఖ ద్వారం ప్రతిష్ట గురువారం వైభవంగా జరిగింది. గ్రామానికి చెందిన బెందాళ రవీంద్రనాథ్ ఆర్థికసాయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదానంలో మూడు వేల మంది పాల్గొన్నారు.

సీతంపేటలో ఎమ్మెల్యే కళావతి ప్రచారం

ప్రజాశక్తి- సీతంపేట

సీతంపేట మండలంలో నాయికమ్మగూడ, పెద్దపొల్ల, దుగ్గి మానాపురం, టిటుకుపాయి పంచాయతీల్లో గురువారం ఎమ్మెల్యే వి.కళావతి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని మళ్లీ ఆదరించాలని ఆమె కోరారు.

కవి సమ్మేళనానికి ఆహ్వానం

ప్రజాశక్తి-సాలూరు

ఉగాది సందర్భంగా కవి సమ్మేళనానికి హాజరు కావాలని శ్రీవెంకట విద్యాగిరి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కోడూరు సాయి శ్రీనివాసరావుకు నెల్లూరుకు చెందిన తెలుగు ప్రాచీన అధ్యయన వేదిక ఆహ్వానించింది. ఆన్‌లైన్ వేదికగా నిర్వహించనున్న ఈ కవి సమ్మేళనానికి హాజరు కావాలని నిర్వాహకులు మాడభూషి సంపత్ కుమార్ ఆయనకు ఆహ్వానం పంపారు.

'ఆశా'ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కొమరాడ

ఆశా వర్కర్లు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి డిమాండ్ చేశారు. గురువారం మాదలింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశావర్కర్లతో కలిసి ఆయన మాట్లాడారు. ఈనెల 7న కార్మిక సంఘ నాయకులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు, ఆశాలు హాజరుకావాలని కోరారు. సమావేశంలో ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

శంకర్రావు కుమార్తెకు నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

మేమున్నాం మీకు అండగా..

ప్రజాశక్తి-వీరఘట్టం

వీరఘట్టంలోని బిసి కాలనీకి చెందిన దవలవలస శంకర్రావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శంకర్రావుతో చదివిన తోటి 1997 పూర్వ విద్యార్థులు ఆ కుటుంబానికి మేమున్నాం అండగా అంటూ భరోసాఇచ్చారు. పూర్వ విద్యార్థులంతా లక్ష రూపాయలు వరకు పోగుచేశారు. శంకరరావు కుమార్తెకి రూ.50 వేల నగదుతోపాటు మరో రూ.50 వేల బాండును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల అనిల్, తూముల మధు, బి.శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై అవగాహన

ప్రజాశక్తి-గుమ్మలక్ష్మీపురం

విద్యార్థులకు పాఠశాల, కళాశాలల స్థాయి నుంచి భూసార పరీక్షలపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వ్యవసాయ శాఖ ఎడి ఆర్.శ్రీనివాస్, జిల్లా ప్రకృతి వ్యవసాయ మేనేజర్ పి.షణ్ముఖరాజు అన్నారు. గురువారం గుమ్మలక్ష్మీపురంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు భూసార ఆరోగ్య పరీక్షలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పొలాలకు భూసారం సక్రమంగా సమతుల్యంగా అందిస్తే పంటలు అధిక రాబడి ఇస్తాయన్నారు. నాణ్యమైన పంటల దిగుబడికి భూసార పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. భూమి సారవంతంగా ఉంటే అందులో వేసిన పంటలు మానవాళికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ మేరకు ప్రతి విద్యార్థి కూడా భూసార పరీక్షలపై అవగాహన పెంచుకొని తల్లిదండ్రులకు, రైతులకు భూసార పరీక్షలపై అవగాహన పెంచేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రస్తా కుంటుబాయి కృషి విజ్ఞాన కేంద్రం భూసార శాస్త్రవేత్త డాక్టర్ పి. స్రవంతి, ప్రిన్సిపల్ పెంటన్న, ఎఒ సిహెచ్.ప్రసాద్, వ్యవసాయ శాఖ సహాయకులు భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటా ప్రచారం

పలాస : ప్రచారం చేపడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి- పలాస

మండలం అల్లుకోల, సవర గోవిందపురం, సుబ్బుగుడ్డిలో టిడిపి నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. టిడిపి అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష, ఎంపీ రామ్మోహన్ నాయుడును అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, మండల అధ్యక్షుడు కుత్తుం లక్ష్మణ్ కుమార్, దువ్వాడ సంతోష్ కుమార్, వంకల కూర్మారావు, పైల సూర్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 11వ వార్డు చిన్నబ్రాహ్మణ వీధి, పెద్ద బ్రాహ్మణ వీధిలో గురువారం టిడిపి ఆధ్వర్యాన ప్రజాగళం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, వార్డు ఇన్‌ఛార్జి చంద్రశేఖర్ త్యాడి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ గాలి కృష్ణారావు, నబిల్లి శ్రీఇనవాస్, సింహాద్రి, సూర్యం, ఇచ్ఛాపురం రమేష్, వంకల జానకిరావు, హనుమంతు చిరంజీవులు, బడదా ఉమాకాంత్, పిన్నింటి మన్మథరావు పాల్గొన్నారు.

నందిగాం: మండలంలోని గొల్లవూరు పంచాయతీ పరిధిలో సొంటినూరు, గొల్లూరు, చిన్నారి గోకర్లపల్లిలో టిడిపి నాయకులు మల్ల బాలకృష్ణ, చంద్రశేఖరరావు, మాదిన లోకనాథం, తూలుగు మహేష్, వడమ లక్ష్మణరావు, జీరు నాని, కవిటి ధర్మారావు తదితరుల ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు.

నందిగాం : ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

హైకోర్టు ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదు

విలేకరులతో మాట్లాడుతున్న రైతులు

ప్రజాశక్తి- పలాస

మండలంలోని కంబిరిగాం గ్రామ పరిధిలోని భూములపై హైకోర్టు ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదని కంబిరిగాం భూములకు సంబంధించిన కోర్టుల ద్వారా ధ్రువీకరించబడిన రైతు కుటుంబ సభ్యులు అన్నారు. ఈ మేరకు కంబిరిగాంలో చెందిన సిపాయి భాస్కరరావు, పడి దాసు, అగరు రాజారావు, అగరు సావిత్రి, కొలికాన మరిడమ్మా, కొలికాన పోలేరావు గురువారం విలేకరులతో మాట్లాడారు. కంబిరిగాం భూములపై హైకోర్టు ఆదేశాలు ఇచ్చారని ఇటీవల వివిధ పత్రికల్లో వచ్చిన ప్రకటనను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. హైకోర్టు కంబిరిగాం భూములు అమ్మకాలు, కొనుగోలు చేయవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందనే అన్న వార్తలో వాస్తవం లేదని చెప్పారు. ఈ భూములకు సంబంధించి ఏవిధమైన కేసులు పెండింగ్‌లో లేవని, ఇనాం పట్టా భూములు పంపిణీ చట్టబద్ధంగా జరిగాయని తెలిపారు. ఆ భూములును ఎవరి హక్కుల ప్రకారం వాళ్లు ప్రశాంతంగా అనుభవించుకుంటున్నారని చెప్పారు. తప్పుడు ప్రచారాలు చేస్తున్న వ్యక్తులపై రెవెన్యూ అధికారులు ఎట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు చెప్పారు. వీరితో పాటు రైతులు పల్లి కృష్ణారావు, పాడి చిన్న లోకనాథం, ఆర్.కృష్ణ, పాడి నారాయణ, కొల్లి కరువాడు పాల్గొన్నారు.

ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలందరు సహకరించాలని ఎస్ఐ కె.వెంకటేష్ అన్నారు. గురువారం పురపాలక సంఘంలోని రెండవ వార్డు పరిధిలోని కృష్ణాపురంలో ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గొడవలు పడి తమ విలువైన కాలాన్ని, భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని ప్రజలకు సూచించారు. గ్రామస్తులకు సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో నిర్భయంగా ప్రతిఒక్కరు ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలను చేయొద్దని, ఎవరైనా ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు నడుచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటేష్

పుచ్చకాయతో పలు ప్రయోజనాలు

పుచ్చకాయలు

ప్రజాశక్తి- రణస్థలం

పుచ్చకాయలు వేసవి తాపాన్ని తీర్చుకోవడానికి బాగా పనికొస్తాయి. ఏ వేళలోనైనా తీసుకోవడానికి అనువుగా ఉంటాయి. పుచ్చకాయలు దాదాపు సంవత్సరమంతా దొరికేవే అయినా, వేసవిలో వీటి వినియోగం చాలా ఎక్కువగా ఉంటుంది. ఎండలో బయలుదేరే ముందు పుచ్చకాయ ముక్కలు తిన్నట్లయితే వడదెబ్బ నుంచి రక్షణగా ఉంటుంది.

పుచ్ఛకాయల వలన కలిగే ఇతర ప్రయోజనాలు: కమిలిపోయిన చర్మానికి పుచ్చకాయ గుజ్జు పట్టిస్తే త్వరగా మానుతుంది. మిగిలిన పండ్ల కంటే పుచ్చకాయల్లో నీటిశాతం చాలా ఎక్కువ కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారికి చక్కని ఫలహారంగా పనికొస్తాయి. బీటా కెరోటిన్లు కంటిచూపు సమస్యలను నివారిస్తాయి. ఇందులోని విటమిన్లు, ఖనిజ లవణాలు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. పుచ్చకాయ ముక్కలను తీసుకున్నా, పుచ్చకాయ రసాన్ని తీసుకున్నా మంచిదే.

రక్తదానం చేస్తున్న ట్రస్టు సభ్యులు

అన్నదమ్ముల రక్తదానం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అరుదైన గ్రూప్ రక్తం అందించి ఇద్దరు రోగుల ప్రాణాలను రక్షించడంలో ధర్మశాస్త్ర సన్నిధానం ట్రస్టు సభ్యులు చేసిన కృషి ప్రశంసనీయమని బరాటం సంతోష్ అన్నారు. నగరంలోని బగ్గు సరోజినీదేవి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆర్.సత్యవతికి సింగిల్ డోనరు రక్తన్ని పాలకొండ ప్రశాంత్, ఆయన సోదరుడు సురేంద్రలు గురువారం రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేశారు. అలాగే సాధన వైద్యశాలలో చికిత్స పొందుతున్న యస్వంత్‌కుమార్‌కు ట్రస్టు సభ్యులు జానకిరామ్ బి పాజిటివ్ ఏభై వేల ప్లేటిలెట్లను అందించి ప్రాణాలు నిలిపారు. కార్యక్రమంలో లయన్స్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ కొంతం సునీల్, సామాజిక సేవకులు ఉర్లం శివతేజ, పొట్నూరు ప్రతాప్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు గుణాకర్, అనంతపల్లి నర్సింగరావు, జగదీష్ పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

11న వాసుదేవరావు వర్ధంతి

వజ్రపుకొత్తూరు: ఈ నెల 11న మామిడిపల్లిలో రిట్టపాడులో పైలా వాసుదేవరావు 14వ వర్ధంతి సభ నిర్వహిస్తున్నామని, దీనిని విజయవంతం చేయాలని ఆయన సోదరుడు రామారావు కోరారు. ఈ మేరకు రిట్టపాడులోని వాసుదేవరావు స్థూపం వద్ద గురువారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. 11న రిట్టపాడులో, 14న పలాస మండలం మామిడిపల్లిలో బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకాకుళ సాయుధ గిరిజన రైతాంగ పోరాటం అనేక విజయాలను సాధించిందన్నారు. వాసుదేవరావు క్లిష్ట పరిస్థితుల్లో ఉద్యమాన్ని కాపాడుతూ పార్వతీపురం ప్రాంతానికి విస్తరింప చేశారని అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు మాట్లాడుతూ వాసుదేవరావు 1952లో కమ్యూనిస్టులో సభ్యుడిగా విప్లవ రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు. సభలో స్మారక ఉపన్యాసం చేయడానికి పిఒడబ్ల్యు జాతీయ కన్వీనర్ వి.సంధ్య, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, పిఒడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.విష్ణు, వాసుదేవరావు కుమార్తె పైల అరుణ స్థానిక నాయకులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి, సవర బంగ్లా కుమార్, వంకల పాపయ్య, మురిపిండి తాతారావు, అప్పారావు పాల్గొన్నారు.

శివాజీ పరామర్శ

పలాస: మందస ఐటిడిపి అధ్యక్షులు తలగాన రాజశేఖర్ అమ్మమ్మ బదకల అప్పలమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి గౌతు శివాజీ మృతురాలు కుంటుంబానికి గురువారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను కుటుంబసభ్యులకు అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు పంచాయతీ అధ్యక్షులు మండల లచ్చయ్య, బదకల రేఖారావు, బత్తిన తారక్, నర్తు ఈశ్వరరావు, పులారి దూరవాసులు, తివ్వయ్య, లచ్చయ్య, శ్రీను పాల్గొన్నారు

కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న శివాజీ